# బీఆర్ఎస్ జెండా.. పేద ప్రజలకు అండ..





టేకులపల్లి: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ, గౌరారంలో జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, టేకులపల్లి: పార్టీలో చేరిన వారితో వరప్రసాద్

### మహబూబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు

బయ్యారం, నవంబర్ 27: బీఆర్ఎస్ జెండా పేద ప్రజలకు అండా అని మహబుబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు. సోమవారం మండలంలోని బల్యాతండా, గౌరారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, రైతుబీమా, రైతు బంధు, దళితబంధు, బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే అనేక పథకాలు అమలవుతాయని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పటుపడుతున్నా బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రగతి సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మూడోవసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అనంతరం పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కర్యాక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు బాలు, దేవోజీ తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లిలో పర్యటిస్తున్న బానోత్ హరిప్రియ

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

టేకులపల్లి, నవంబర్ 27: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 40 కుటుంబాలు ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. బిల్లుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల నుంచి కాంగ్రెస్‌కు చెందిన 20కుటుంబాలు, సుక్కలబోడు గ్రామానికి చెందిన 20కుటుంబాలు చేరాయి. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరిప్రియ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూపి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల పని చేయాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో శంభునిగూడెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు, బోడు గ్రామ పంచాయతీ బోడు కొత్తగూడెం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా రాధ, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, ధారావత్ బాలాజీ, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, జాలది అప్పారావు, భూక్యా బాలకృష్ణ, భూక్యా రమేశ్, భూక్యా పాపానాయక్, పార్టీలో చేరిన వారు బానోత్ రవి, లింగయ్య, జాగ్యా,హరి. తేజ్యా, గుగులోత్ నవీన్, బానోత్ లాలు, బానోత్ కిషన్ పాల్గొన్నారు.

## మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆరే

### మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్



మాట్లాడుతున్న మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్

టేకులపల్లి, నవంబర్ 27: తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకలే బీఆర్ఎస్‌ను మరోమారు ప్రజలు గెలిపిస్తారని, మూడోసారి సీఎంగా కేసీఆర్ ఏంటానపి మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. సోమవారం టేకులపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు, ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని, ప్రతి పక్షపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో ప్రతి పల్లె అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇల్లెందు నియోజక వర్గం అభివృద్ధి సంక్షేమంలో సీఎం సహాకారంతో బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ అనేక బీటీ, సీసీ రోడ్లను నిర్మించిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్టుగా గ్యాస్ సిలిండర్‌ను రూ.400, రైతు బంధు, పింఛన్‌ను పెంచుతామన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా హరిప్రియ, రాష్ట్రంలో ముచ్చటగా మూడోవ సారి సీఎం కేసీఆర్‌ని దీవించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి బానోత్ వెంకట ప్రవీణ్‌నాయక్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు రామచంద్రనాయక్, వాస్‌నాయక్, దేవిలాల్‌నాయక్, కోట్యానాయక్, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, శ్రీనివాసరాజు, భూక్యా లాల్‌నాయక్, ఉపెందర్‌బాబు, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll**

**Format C-1**

*(for Candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **RAMBAI ALIAS HARIPRIYA BANOTH**
H.No. 2-21, Dasuthanda (Vi), Tekulapally (M), Bhadradri Kothagudem Dist - 507123.

Name of Political Party : **BHARATHA RASHTRA SAMITHI**

*(Independent candidates should write "Independent" here)*

Name of Election : **TSLA - 2023**

Name of Constituency : **111 - YELLANDU (ST)**

I, **RAMBAI ALIAS HARIPRIYA BANOTH** (name of candidate), a candidate for the abovementioned election declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section of Acts concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| NILL | NILL | NILL | NILL | NILL |

(B) Details about cases of conviction for criminal offences

| | | | | |
|---|---|---|---|---|
| NILL | NILL | NILL | NILL | NILL |

In the case of election to Council of States or election to Legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

### కమ్యూనిస్టు పార్టీలో విలువలు దిగజారాయి

### మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ వై శ్రీనివాసరెడ్డి

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 27: కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి బీఆర్ఎస్‌లో చేరామని, గత తొమ్మిదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగభివృద్ధి సాధిస్తోందని మున్సిపల్ కౌన్సిలర్ వై శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. 25సంవత్సరాలకు పైగా కమ్యూనిస్టు పార్టీలో పనిచేశామని, పార్టీ పటిష్ఠతకు అలుపెరుగకుండా కృషి చేశామన్నారు. కానీ మమ్మల్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ పెద్దలు ఆధిపత్య ధోరణులు ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో తాము ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎప్పుడు మమ్మల్ని వేరుగా చూడలేదని, అధికార, ప్రతిపక్ష సభ్యులను సమానంగా చూసి ప్రతీ వార్డుకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఉద్దేశ్యంతో తాము పార్టీ మారామని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ విజన్ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో సాగిస్తున్న ఈ మహాకార్యానికి తామంత అండగా నిలవాలని అనుకున్నామని అందుకే పార్టీ మారామని వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. తాము డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తులం కాదనే విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కమ్యూనిస్టు విధానాలు నచ్చకనే పార్టీని వదిలేశామని, రాజకీయ కురుక్షేత్రంలో తామంతా కేసీఆర్, వనమా సైనికులుగా పనిచేస్తామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు మాచర్ల రాజకుమారి, నేరేళ్ల సమైక్య, బోయిన విజయ్‌కుమార్, పాలోజు సత్యనారాయణ చారి, బీఆర్ఎస్ నాయకులు బీమా శ్రీధర్, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జలగం వర్గానికి రాజీనామా

కొత్తగూడెం టౌన్, నవంబర్ 27 : నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలం కొత్తఅంజనాపురం గ్రామ పంచాయతీలో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్యర్థి వనమా వెంకటేశ్వరరావుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని భావించిన యువకులు జలగం వర్గానికి రాజీనామా చేశారు. ఈ మేరకు సోమవారం వీరంతా బీఆర్ఎస్‌లో చేరారు. వనమా గెలుపు కోసం తమవంతు మద్దతు తెలిపారు. సొసైటీ చైర్మన్ మండె వీర హన్మంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్యల సమక్షంలో ఆదినారాయణ, జబ్బా కుమార్ స్వామి, బాలకృష్ణ, రఘు, జబ్బా శ్రీను, తాటి కల్యాణ్, పవన్, కల్యాణ్, ముక్తి రాజేశ్, తాటి రాంబాబు, జబ్బా గణేశ్, వజ్జా నర్సింహారావు, ముక్తి ప్రభాకర్, తాటి నరేశ్, ముఖాల నర్సింహారావులు చేరారు. కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షుడు రెడ్డెం తులసీ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ నాయకులు